TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 171   గురువారం 13-02-2025   పేజీలు : 06   వేల : 05/-

## పేదలకు సబ్సిడీ కోత బిలకు సబ్సిడీలు

**- నిత్యవసర సరుకుల పై మోయలేని పన్నుల భారాలు**

**- ఉపాధి హామీకి మొండి చేయి**

**- నిత్యవసర సరుకులపై జీఎస్టీ పన్నులు రద్దు చేయాలి**

**- మధ్యతరగతికి 12 లక్షల పన్ను మినహాయింపు వట్టి మాటే**



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 12:** కేంద్ర బడ్జెట్ గ్రామీణ పేదలు పైన ప్రభావం సెమినార్ లో రాజ్యసభ సభ్యులు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శివదాసన్‌పేదల సంక్షేమానికి సబ్సిడీలను కోత విధించి కార్పొరేట్ అధిపతిలకు పన్నులను మినహాయింపు ఇచ్చారని, మధ్యతరగతి ప్రజలకు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ప్రచారం వట్టి మాటేనని రాజ్యసభ సభ్యులు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి శివదాసన్, విక్రమ్ సింగ్ అన్నారుసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ గ్రామీణ పేదలపై ప్రభావం అనే అంశంపై నిర్వహించిన సెమినార్ జరిగింది ఈ సెమినార్కు ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ నిత్యావసర సరుకులపై జీఎస్టి పన్నులు విధించి ముక్కు పిండి పేదల నుండి పనులు వసూలు చేస్తున్నారని బడా కార్పొరేట్ యాజమాన్యాలకు పన్నులు మినహాయింపు ఇవ్వడంతో పాటు పారు బకాయిలు పేరుతో కోట్లాది రూపాయల బకాయిలను రద్దు చేశారని చేశారు జీఎస్టీ పన్నుల నుండి నిత్యవసర సరుకు లను మినహించాలని డిమాండ్ చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి పెద్ద ఎత్తున నిధులు పెంచాలి అనే డిమాండ్ ను పట్టించుకోలేదన్నారు గతంలో కేటాయించిన 86 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారని చెప్పారు ఆహార భద్రత వ్యవసాయ సబ్సిడీలను పెద్ద ఎత్తున కుదించారని చెప్పారు పేదరికంలో అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడం కోసం ఎలాంటి చర్యలు ఈ బడ్జెట్లో లేవని చెప్పారు ఎల్పిజి ఉజ్వల స్కీం నిధులు కోత విధించారని అన్నారు ఎస్సీ ఎస్టీ విద్యార్థుల స్కాలర్షిప్లు సబ్ ప్లాన్ నిధులను వారి జనాభా ఆధారంగా కేటాయించలేదని పేర్కొన్నారు క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ గురించి ఒక్క మాట కూడా చెప్పలేదని అన్నారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు కట్టించే ఇండ్ల స్లాబ్ ను పెంచాలనే డిమాండు ఉన్నాగాని బడ్జెట్లో ఒక్క పైసా కేటాయించలేదని అన్నారు పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ఉపాధి పనిని విస్తరింప చేయాలని అడుగుతున్న నిధులు కేటాయింపు లేదని అన్నారు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టిందని చెప్పారు. ఈ సెమినార్లో అఖిలభారత నాయకులు %ఎ% వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే లాజరస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్ బి పద్మ , రాళ్ల బండి శశిధర్ రాష్ట్ర కమిటీ సభ్యులు రవీందర్ జంగయ్య మల్లేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ వచ్చే ధైర్యం లేక రాహుల్ గాంధీ పారిపోయారు

**- హామీలపై ప్రజలు నిలదీస్తారనే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు**

**- మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్**

**- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా శంఖారావం**

**- రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు**

**- రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయి**



**హైదరాబాద్ :** వరంగల్ వచ్చే ధైర్యం లేక కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. హామీలపై ప్రజలు నిలదీస్తారనే రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని తెలిపారు. అదే వరంగల్ లో రాహుల్ గాంధీ చేసిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని, కాబట్టి వరంగల్ డిక్లరేషన్ పై రైతులు ప్రశ్నిస్తారని రాహుల్ గాంధీ భయపడ్డారని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు.మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న హైదరాబాద్ లో తలపెట్టనున్న మహిళా శంఖారావం సభ పోస్టర్ ను ఎమ్మెల్సీ కవిత బుధవారం నాడు తన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మడం లేదని ఎన్నికలప్పుడు ఢిల్లీ నుంచి నాయకులను తీసుకొచ్చారని, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి చిలుక పలుకులు పలికారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖం కాదు... సోనియా, ప్రియాంకా, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ హామీల అమలును విస్మరించిందని తెలిపారు.అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు 2500 ఇవ్వడం లేదని, దాంతో రేవంత్ రెడ్డి మహిళలకు రూ 35 వేల చొప్పున బాకీ పడ్డారని తెలిపారు. రూ. 35 వేలను ప్రతీ మహిళా బ్యాంకు ఖాతాలో జమా చేయాలని డిమాండ్ చేశారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇస్తామని రేవంత్ రెడ్డి మోసం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పై అక్కసుతో కేసీఆర్ కిట్ ల పంపిణీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రులకె వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ ఆస్పత్రులపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సుల సంఖ్యను తగ్గించారని అన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, తక్షణమే దాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ రేటు 20 శాతం పెరిగిందని, ఆడపిల్ల కాలేజీకి వెళ్తే ఇంటికొచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శివారు ప్రాంతాల్లోని ఇళ్లలో దొంగలు చెలరేగుతున్నారని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క మతకల్లోలం జరగలేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ఎక్కడో ఒక చోట తరుచూ మతకల్లోలాలు జరుగుతున్నాయని ఎత్తిచూపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పనిచేయడం లేదని పేర్కొన్నారు. భద్రత కోసం కూడా మహిళలు పోరాటం చేయాల్సిరావడం బాధాకరం అని అన్నారు.

## ఉక్రెయిన్ ఏదో ఒకరోజు

## రష్యాలో భాగం కావచ్చు



రష్యా ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘ వారు (రష్యా, ఉక్రెయిన్‌లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు, చేసుకోకపోవచ్చు.. ఉక్రెయిన్లు రష్యన్లు కావొచ్చు.. కాకపోవచ్చు’ అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌తోపాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో కీవ్‌కు పంపనున్నట్టు ఆయన వెల్లడించారు. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వచ్చేవారం మ్యూనిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్ర్ష్యాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికారం లోకి వచ్చిన ట్రంప్ తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ శాంతి చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు కూడా చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా దీనికి వారు కూడా అంగీకరించారన్నారు. ఈ డీల్‌లో భాగంగా కీవ్ అధీనం లోని అరుదై న ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

## వలసదారుల అణచివేత తగదు



వాటికన్: అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు అమెరికా భారీ బహిష్కరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. అక్రమంగా ఉన్నారనే కారణంతో వారిని బలవంతంగా పంపించి వేయడమనేది వారి గౌరవాన్ని తగ్గించినట్టే అవుతుందన్నారు. అమెరికా బిషప్‌లకు లేఖ రాసిన పోప్.. వలసదారుల అణచివేతకు ట్రంప్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొన్నారు.నేరస్థుల నుంచి తమ ప్రజలను రక్షించుకునే హక్కు ఆయా దేశాలకు ఉందని పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. అయితే, తీవ్ర పేదరికం, హింస, అభద్రత, దాడులు, వాతావరణ విపత్తుల కారణంగా సరిహద్దులు దాటి వచ్చే వారిని మాత్రం స్వాగతించాలని, వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం తమ సామర్థ్యాల మేరకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అయితే, అమెరికాలో కొనసాగుతున్న ఆపరేషన్‌పై తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు చెప్పిన పోప్.. అది సరైన ఫలితం ఇవ్వదన్నారు. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు 8వేల మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా.. మరికొందరు జైళ్లలో, ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది.


# వనపర్తికి ఐ.టి టవర్ మంజూరు

## - రూ. 22 కోట్లు విడుదల

## - ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## - రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి

**వనపర్తి** జిల్లాకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) టవర్ మంజూరు అయిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు.బుధవారం బిఆర్ అంబేద్కర్ సచివాలయ మీడియా సెంటర్లో విలేకరుల సమావేశంలో జి. చిన్నారెడ్డి ఐ.టి టవర్ మంజూరు అంశాలను వెల్లడించారు.వనపర్తి లో ఐటీ టవర్ నిర్మాణం కోసం రూ 22 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఐ టీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ వన్ తేదీ 11-2-2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణ శివారులోని నాగవరం గ్రామంలోని రెండు ఎకరాల స్థలంలో ఐటీ టవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 25 వేల చదరపు అడుగుల లో ఐటీ భవన నిర్మాణం జరుగుతుందని ఈ భవనంలో ఏకకాలంలో 250 మంది ఐటి ప్రొఫెషనల్స్ పనిచేసుకునే సౌకర్యం ఉంటుందని చిన్నారెడ్డి వివరించారు.గ్రామీణ ప్రాంతంలో ఐటి అబ్బులను అభివృద్ధి చేయడంలో భాగంగా వనపర్తికి ఐటి టవర్ మంజూరు అయిందని సామాజిక ఆర్థిక అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి సౌకర్యం కల్పించేందుకు ఈ ఐటి టవర్ ను వనపర్తి లో ఏర్పాటు చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.వనపర్తి కి మంజూరు అయిన హైటు టవర్ ను ఒక సంవత్సరం కాలంలో నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఐటీ ప్రొఫెషనల్ ప్రొఫెషనల్ స్కూల్ ఐటీ టవర్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని వనపర్తి జిల్లాకు ఇది శుభవార్త అని చిన్నారెడ్డి తెలిపే పేర్కొన్నారు.వనపర్తి ప్రాంతంలో విద్యాభ్యాసం చేసిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల ఐటీ టవర్ మంజూరు అయిందని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ ను వణికిస్తోన్న బర్డ్ ఫ్లూ.. అప్రమత్తమైన తెలంగాణ

**అమరావతి ఫిబ్రవరి 12** : ఆంధ్రప్రదేశ్ ను బర్డ్ ఫ్లూ వణికిస్తోంది. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాధితో వేల కోళ్లు చనిపోవడం కలకలం సృష్టించింది. బర్డ్‌ఫ్లూ సోకిన 10 కిలో మీటర్ల పరిధిని సర్వెలెన్స్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోనూ బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అనుమలంకపల్లిలో బర్డ్ ఫ్లూతో 10 వేలకు పైగా కోళ్ల మృత్యువాతపడ్డాయి. ఇవాళ మరో రెండు వేల కోళ్లు మృతి చెందాయి. కోళ్ల శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపారు.బర్డ్‌ఫ్లూ కలకలంతో తెలంగాణ సర్కార్ అప్రమత్తమైంది. తెలంగాణ సరిహద్దుల్లో 24 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్‌పోస్టులు, భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట దగ్గర ఒక చెక్‌పోస్టు ఉంది. ఎపి నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను అధికారులు వెనక్కి పంపుతున్నారు. బర్డ్‌ఫ్లూపై రైతులకు అవగాహన కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ కనిపిస్తోంది. భాగ్యనగరంలో చికెన్ అమ్మకాలు 50 శాతానికి పడిపోయాయి. హైదరాబాద్‌లో రోజుకు 6 లక్షల కేజీల చికెన్ అమ్మకాలు జరుగుతున్నాయి. కిలో చికెన్ ధర రూ.150కి పడిపోయింది. దీంతో చికెన్ వ్యాపారులు ఆందోళనలో ఉన్నారు.



# ఉచిత పథకాల ప్రకటన విధానాన్ని ఆక్షేపించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 12** : ఎన్నికల ముందు ఉచిత పథకాల ప్రకటన విధానాన్ని సుప్రీం కోర్టు బుధవారం ఆక్షేపించింది. ఉచిత రేషన్, నగదు అందుతున్నందున పని చేయడానికి జనం సుముఖంగా లేరని కోర్టు వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు గూడు కల్పన హక్కు సంబంధిత పిటిషన్‌పై విచారణ సందర్భంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, అగస్టీన్ జార్జి మసీహ్‌తో కూడిన ధర్మాసనం ఆ వ్యాఖ్యలు చేసింది. 'దురదృష్టవశాత్తు ఆ ఉచితాల కారణంగా జనం పని చేయడానికి సుముఖత చూపడం లేదు. వారు ఉచిత రేషన్లు పొందుతున్నారు. వారు ఏ పనీ చేయకుండానే నగదు అందుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ అభిప్రాయం వెలిబుచ్చారు.'వారి పట్ల మీ ఆందోళనను మేము గుర్తిస్తున్నాం. అయితే, వారిని సమాజంలో ప్రధాన స్రవంతిలో భాగం చేసి, దేశ అభివృద్ధికి పాటుపడేందుకు వారిని అనుమతించడం మెరుగు అవుతుంది కదా' అని బెంచ్ పేర్కొన్నది. పేదరిక నిర్మూలన పథకం ఖరారు ప్రక్రియలో కేంద్రం ఉన్నదని, అది పట్టణ ప్రాంత నిరాశ్రయులకు గూడు కల్పించడంతో సహా వివిధ సమస్యలను పరిష్కరించగలదని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి బెంచ్‌తో చెప్పారు. పట్టణ పేదరిక నిర్మూలన పథకం ఎప్పటి నుంచి వర్తిస్తుందో కేంద్రం నుంచి ధ్రువీకరణ పొందవలసిందని అటార్నీ జనరల్‌ను బెంచ్ కోరింది. సర్వోన్నత న్యాయస్థానం ఆరు వారాల తరువాత ఈ విషయం విచారిస్తామని ప్రకటించింది.

# గాజాను కొనుగోలు చేయాల్సిన

# అవసరం లేదు..స్వాధీనం చేసుకుంటాం

**వాషింగ్టన్ ఫిబ్రవరి 12** : గాజాను స్వాధీనం చేసుకొని, తిరిగి నిర్మిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 తో భేటీ అయిన ట్రంప్ , ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. దాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం లేదంటూ వ్యాఖ్యానించారు. ' మేము గాజాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. దాన్ని స్వాధీనం చేసుకుంటాం. గాజాను రక్షించి పునరుద్ధరిస్తాం. అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ఆలోచన నాకు లేదు. మధ్య ప్రాచ్యం లోని ప్రజలకు అనేక ఉద్యోగాలు సృష్టించనున్నాం' అని ట్రంప్ ఓవెల్ కార్యాలయంలో విలేకరులతో తెలిపారు.ఖ2 వేల మంది పిల్లలను తీసుకుంటాం యుద్ధం కారణంగా అనారోగ్యంతో , క్యాన్సర్‌తో బాధపడుతున్న 2 వేల మంది చిన్నారులను తమ దేశానికి తీసుకువెళతామని అబ్దుల్లా 2 ప్రకటించారు. దీనిని ట్రంప్ అద్భుతమైన విషయంగా పేర్కొన్నారు. అయితే , నిరాశ్రయులైన పాలస్తీనియన్లకు ఆశ్రయం కల్పించాలనే ప్రతిపాదనను మాత్రం జోర్డాన్ రాజు తిప్పి కొట్టారు. వారిని అక్కడి నుంచి పంపించకుండా గాజాను తిరిగి నిర్మించాలన్నారు. ట్రంప్ ప్రతిపాదనపై అరబ్ దేశాలు రియాద్‌లో చర్చిస్తాయన్నారు. అమెరికా గాజాను స్వాధీనం చేసుకోవాలనే ఆలోచనను గత వారం తొలిసారి ట్రంప్ బయటపెట్టారు.నాడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తో భేటీ తరువాత ఆయన ఈ ప్రకటన చేశారు. దానిని స్వాధీనం చేసుకొని ఓ వెకేషన్ ప్రదేశంగా (రివేర) అభివృద్ధి చేస్తామని వ్యాఖ్యానించారు. నాడు నెతన్యాహు కూడా దీనిని ఓ విప్లవాత్మక ఆలోచనగా అభివర్ణించారు. హమాస్ మాత్రం ట్రంప్ ఆలోచనలను తీవ్రంగా తప్పు పట్టింది. పాలస్తీనాలో గాజా విడదీయలేని భాగంగా స్పష్టం చేసింది. ఈ ప్రకటనకు ముందు గాజాలో యుద్ధం కారణంగా నిరాశ్రయులైన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ట్రంప్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ఆయా దేశాలు ఖండించాయి. దీనికి నిరాకరిస్తే అమెరికా నుంచి అందే సాయం నిలిపివేస్తామంటూ ట్రంప్ హెచ్చరించారు. ఈ నేపథ్యం లోనే అబ్దుల్లా 2 ట్రంప్‌తో భేటీ అయ్యారు.

# ఇంద్రాణీ ముఖర్జీ విదేశాలకు వెళ్లేందుకు

# అనుమతిని తిరస్కరించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 12** : షీనా బోరా హత్య కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న ఇంద్రాణీ ముఖర్జీ విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తిని సుప్రీం కోర్టు తిరస్కరించింది. విదేశాలకు వెళ్తే మళ్లీ తిరిగి వస్తారనే గ్యారంటీ లేదని పేర్కొంది. విదేశాలకు వెళ్లేందుకు అనుమతి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సమర్థించిన సుప్రీం ధర్మాసనం ఈ కేసు విచారణను ఏడాది లోపల పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. " మళ్లీ తిరిగి వస్తారన్న గ్యారంటీ లేదు. విచారణ తుది దశకు చేరుకుంది. విచారణ కొనసాగుతున్న వాస్తవాన్ని పరిగణన లోకి తీసుకొని, ఈ దశలో మీ విజ్ఞప్తిని అనుమతించలేం. విచారణ వేగవంతం చేసి ఏడాది లోగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశిస్తున్నాం " అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది.



# ఎపిలో పెట్టుబడులకు సిఫి చైర్మన్ సుముఖత మంత్రి లోకేష్

**అమరావతి ఫిబ్రవరి 12** : ఎపిలో పెట్టుబడులకు సిఫి చైర్మన్ సుముఖత వ్యక్తం చేశారని మంత్రి లోకేష్ తెలిపారు. సిఫి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో లోకేష్ మాట్లాడారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై సమావేశం జరిపామన్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి లోకేష్ వివరించారు. దీంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుకు వివరణ ఇచ్చామన్నారు. నూతన ఐటి పాలసీల తీసుకొస్తామని లోకేష్ స్పష్టం చేశారు.




# చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలి


## - పార్టీ శ్రేణులకు జగన్ మోహన్ రెడ్డి పిలుపు

**మరావతి ఫిబ్రవరి 12** : ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో తాడేపల్లి సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ ప్రసంగించారు. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎలు, ఎంపిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, వైసిపి నేతలు, తదితరలు పాల్గొన్నారు.



# 19న సిఇసి, ఇసి నియామకాలపై పిటిషన్ల విచారణ

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 12** : 2023 చట్టం కింద ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసిల) నియామకాలను సవాల్ చేస్తున్న పిటిషన్లను ఈ నెల 19న విచారిస్తామని సుప్రీం కోర్టు బుధవారం ప్రకటించింది. ఈ లోగా ఏమైనా సంభవిస్తే పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఆ పిటిషన్లను బుధవారం విచారిస్తామని ఇంతకుముందు ప్రకటించారని, కానీ వాటిని 19న విచారణ జాబితాలో చేర్చారని ఎన్‌జిఒ ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (ఎడిఆర్) తరఫున హాజరవుతున్న న్యాయవాదిప్రశాంత్ భూషణ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనంతో చెప్పారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ 18న రిటైర్ కానున్నారని, తాము సవాల్ చేసిన 2023 చట్టం కింద కొత్త సిఇసిని ప్రభుత్వం నియమించవచ్చునని, కనుక ఈ కేసును అత్యవసరంగా విచారించవలసి ఉందని ప్రశాంత్ భూషణ్ వాదించారు.'మేము ఈ కేసు విచారణను 19కి నిర్ధారిస్తున్నాం. ఈలోగా ఏమైనా సంభవిస్తే పరిణామాలు తప్పవు' అని బెంచ్ స్పష్టం చేసింది. జస్టిస్ కాంత్ అస్వస్థతతో ఉన్నందున కేసుల విచారణను 19న నిర్ధారిస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం రిజిస్ట్రీ తమకు తెలియజేసిందని ఎన్‌జిఒ తరఫున హాజరవుతున్న ప్రశాంత్ భూషణ్ చెప్పారు.ఇక అన్ని వ్యవహారాలను 19న విచారణకు చేపడతామని జస్టిస్ కాంత్ తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఈ నెల 3న ఈ కేసు విచారణను బుధవారానికి (12కు) నిర్ణయిస్తూ యోగ్యత ప్రాతిపదికను అంతిమంగా కేసును తేలుస్తామని స్పష్టం చేసింది.ప్రధాని, ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)తో కూడిన స్వతంత్ర కమిటీ ద్వారా నియామకానికి ఇసిలను ఎంపిక చేయవలసి ఉంటుందని 2023 నాటి తీర్పు స్పష్టం చేసిందని భూషణ్ అంతకుముందు చెప్పారు. 'వారు ఒక చట్టం తెచ్చారు. దాని కింద ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, మరొక మంత్రిని తీసుకువచ్చారు, ఆ విధంగా కమిషనర్ల నియామకం ప్రభుత్వం సంతుష్టి మేరకే జరుగుతుందన్న మాట. ఎన్నికల కమిషనర్ల నియామకానికి స్వతంత్ర కమిటీ ఉండడం అవసరం' అని భూషణ్ బెంచ్‌తో చెప్పారు. 2023 మార్చి 2 నాటి రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ప్రకారమే సిఇసి నియామకం జరపాలని కేంద్రాన్ని ఆదేశించవలసిందని కోరుతూ తాము ఒక అర్జీ దాఖలు చేశామని పిటిషనర్ కాంగ్రెస్‌కు చెందిన జయ ఠాకూర్ తరఫున హాజరవుతున్న న్యాయవాది వరుణ్ ఠాకూర్ అంతకుముందు బెంచ్‌కు తెలిపారు.



# బంగ్లాదేశ్‌లో డిసెంబర్‌లో సార్వత్రిక ఎన్నికలు

బంగ్లాదేశ్‌లో డిసెంబర్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నట్లు, అందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నట్లు బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం మంగళవారం తెలిపింది. బంగ్లాదేశ్‌లో డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా విధ్వంసకాండ జరిగాక సార్వత్రిక ఎన్నికల ప్రతిపాదనకు తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ ముహమ్మద్ యూనుస్ ఒప్పుకున్నట్లు తెలిసింది. డిసెంబర్ నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని మజీ ప్రధాని ఖలీదా జియాకు చెందిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి)కి మూనుస్ హామీ ఇచ్చిన మరునాడు ఈసి ఈ వ్యాఖ్యలు చేసింది.ఎన్నికల కమిషనర్ అబుల్ ఫజల్ మొహమ్మద్ సనావుల్లా విలేకరులతో మాట్లాడుతూ 'ఈ సంవత్సరం డిసెంబర్‌లో సార్వత్రిక ఎన్నికలకు మేము సిద్ధమవుతున్నాము' అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ ప్రతినిధి స్టీఫన్ లిల్లర్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలు బంగ్లాదేశ్ చరిత్రలో అత్యుత్తమం కానున్నాయని ఐక్యరాజ్యసమితి అంచనా వేసిందన్నారు. 'స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి మేము ఈసికి మద్దతు ఇస్తున్నాము' అన్నారు.

# మీషన్ భగీరథ నీరు పక్కదారి

## - నిర్లక్ష్యపు అధికారుల కారణంగా ప్రజలు అవస్థలు

**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి 12 :** తానూర్ మండలంలో మీషన్ భగీరథ నీరు ప్రజలకు అందకుండా, అధికారుల నిర్లక్ష్యంతో వ్యవసాయ పొలాలకు మళ్లుతోంది. బోరిగాం గ్రామ బాలాజీ గుట్ట వద్ద, హిప్నెల్లి గ్రామ సమీపంలో కొందరు రైతులు అక్రమంగా నీటిని వాడుతున్నారు. దీంతో గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు దీనిపై తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.వేసవి రాకతో మండలంలోని పలు గ్రామాల్లో నీటి కొరత తీవ్రంగా ఉంది. హిప్నెల్లి గ్రామంలో ప్రజలు గత వారం రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. న్యూ అబాది నుంచి పాత ఊరికి కాలినడక వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ అక్రమ జల



వినియోగాన్ని అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. తక్షణమే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి, గ్రామాలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం

## - ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్

**ముధోల్ (మనవెలుగు ) ఫిబ్రవరి 12 :** విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం అవుతుందని ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్రావు పటేల్ ఉన్నారు. ముధోల్ మండలం ఎడ్బిడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-చించాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మచ్కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ తరుపున ట్రస్ట్ ఛైర్మెన్ మోహన్ రావ్ పటేల్ గ్రామస్థుల సమక్షంలో ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదివేమెళకువలు అనుసరించే విధానంపై వివరించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని, ప్రతి



ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.విద్యార్థులు పాఠశాల అధ్యాపకులు మోహన్ రావ్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల అధ్యాపకులు, ట్రస్ట్ టీం సభ్యులు, ముధోల్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 12 :** మండల కేంద్రమైన ముధోల్లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే వనులు చేపడుతున్నారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండి లోనే వేయాలని సూచించారు. ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా




గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# ఆర్జీయూకేటీలో మై విలేజ్ షో బృందం ఇష్టా గోష్టి

## - గమ్మత్తుగా గంగవ్వ ముచ్చట్లు



**బాసర (మనవెలుగు) ఫిబ్రవరి 12 :** ఆర్జీయూకేటీలో ఇన్ఫ్యూజన్ టాక్స్ 2, మై విలేజ్ షో బృందం ఇష్టా గోష్టి చర్చ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణలోని అత్యంత ప్రసిద్ధ డిజిటల్ సృష్టికర్తలు, వ్యవస్థాపకులను ఒకచోట చేర్చిన ప్రేరణాత్మక కార్యక్రమని ఓ ఎస్ డి ప్రొఫెసర్ మురళి దర్శన్ పేర్కొన్నారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ ఆదేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, 2000 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వబీ మై విలేజ్ షో వ్యవస్థాపకుడు శ్రీకాంత్, కీలక సభ్యుడు చందు, ప్రముఖ ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ స్టీఫెన్ భాను ఉన్నారు. సెషన్లో, స్పీకర్లు తమ స్ఫూర్తిదాయకమైన కథలు, సవాళ్లు మరియు కంటెంట్ సృష్టి, వ్యవస్థాపకత, డిజిటల్ వృద్ధిపై విలువైన విషయాలను పంచుకున్నారు.మత్తు పదార్థాలు అయినటువంటి డ్రగ్స్ కి ఎంత దూరముంటే అంత మంచిదని, మత్తుకు బానిసై తల్లిదండ్రులను చంపుకున్న ఘటన మన ప్రాంతంలోనే జరిగిందని దయచేసి వాటికి



దూరముండి మీ బంగారు భవిష్యత్తు ను కాపాడుకోవాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సెషన్ విద్యార్థులు అతిథులతో నేరుగా సంభాషించడానికి వీలు కల్పించింది, ఇది ఈవెంట్ను అత్యంత ఆకర్షణీయంగా మార్చింది. ప్రేక్షకుల నుండి వచ్చిన అఖండ స్పందన, విద్యార్థులలో వ కథ చెప్పడం పట్ల పెరుగుతున్న ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ రణధీర్ సాగి , డాక్టర్ రాకేష్ రెడ్డి, కోఆర్డినేటర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

## - పాల్గొన్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణ

**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి 12 :** 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంట్లో భాగంగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాల తో పాటు బాసర మండల కేంద్రంలోని ఉర్దూ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితరాణ పదవ తరగతి విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. పరీక్షల్లో విద్యార్థులు ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఇప్పటికే సిలబస్ పూర్తి కావడంతో పాటు రివిజన్లు సైతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు స్లిప్ టెస్ట్ నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించేందుకు ఇప్పటికే ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేశారని అన్నారు. విద్యార్థుల్లో ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రేరణాత్మక సందేశం ఉత్సాహాన్ని నింపింది. ఈ



కార్యక్రమంలో బాసర మండల విద్యాధికారి జి. మైసాజి, రబింద్రా ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్ భీమారావు దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం

**ముధోల్ (మన వెలుగు)ఫిబ్రవరి 12 :** మండల కేంద్రమైన తానూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిఆర్డిఓ విజయలక్ష్మి ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని నర్సరీల నిర్వహణ ఉపాధి పనులు తో పాటు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులపై సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ఉపాధి పనులను సైతం పారదర్శకంగా చేపట్టాలన్నారు. నర్సరీల నిర్వహణలో లోపాలకు తావు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో, ఎంపిఓ, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# గురువుగారిని సన్మానించడం చాలా ఆనందంగా ఉంది

**నిర్మల్ టౌన్ (మనవెలుగు) ఫిబ్రవరి 12 :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన కళా ఉత్సవంలో భాగంగా తెలంగాణ కళా సాంస్కృతిక శాఖ రాష్ట్ర కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేసారు. గంగా ప్రసాద్ ఒక జానపదం లోనే కాక హరికథ, బుర్రకథ, వీధి నాటకాలు, పల్లె సద్దులు, పౌరాణిక నాటకాలలో ప్రధాన పాత్రలు పోషించారు. ఇంతే కాకుండా గత ముప్పై నలభై సంవత్సరాలనుండి సమాచార పౌరసంబంధాల శాఖ నిర్వహించిన మూఢ నమ్మకాలపైన ఆయన మ్యాజిక్ షో లను ప్రదర్శించి మూఢ విశ్వసాలను ప్రజల నుండి పారద్రోలాడు అందుకు గాను తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంస్థ ఆయన్ని గుర్తించి "సకల కళా వల్లభ" పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ప్రసాద్ వృత్తి రీత్య స్వర్ణకారుడైనప్పటికీ ఈ కళలో చాలా నైపుణ్యం కనబరిచారు. ఇప్పటికీ పౌరణికం లో తన సేవలను అందిస్తున్నారు.ఇన్ని రోజులకు నన్ను గుర్తించి ఈ పురస్కారం ఇవ్వడం అది తన




శిష్యుని చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని తీసుకోవడం, తన ఎదుగుదలను చూసి చాలా సంతోషిస్తున్నాను అని సాట్ల గంగా ప్రసాద్ తెలియజేసారు.


# ప్రారంభమైన సమ్మక్క-సారలమ్మ జాతర

**ముధోల్ ( మన వెలుగు ) ఫిబ్రవరి 12 :** సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాలు బుధువారం ముధోల్ మండలంలోని ఎడ్బిడ్ తండాలో వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతర మొదటి రోజున సమ్మక్క కు ఒడి బియ్యం సమర్పించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో సమ్మక్క- సారలమ్మ ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు రేణుకమ్మ, పూజారి సతీష్, సత్యవతి విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.



# 14 న నిర్మల్ లో 8 ట్రాక్టర్ల ఇసుకకు వేలం

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) ఫిబ్రవరి 12 :** నిర్మల్ లో 80 ట్రాక్టర్ల అక్రమ ఇసుక వేలం వేస్తున్నట్లు అర్బన్ తాసిల్దార్ రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల అక్రమంగా తరలిస్తున్న 80 డాక్టర్ల అక్రమ ఇసుకను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసిన మన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు సూచనల మేరకు వేలం చేయనున్నట్లు తెలిపారు ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు



మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఉప పీఠం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 12 :** ముధోల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీ మదచల ఋషి రామడుగు శివరామదీక్షిత గురుపీఠం రాజయోగాశ్రమం ఉపపీఠం నూతన భవన ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామస్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపుల సీజ్



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 12 :** మండల కేంద్రమైన ముధోల్ లోని సాయి మాధవ్ నగర్ లో గల ఖాళీ ప్లాట్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకడం లను సీజ్ చేసే ప్రక్రియ ముమ్మరంగా సాగుతుంది. ఆర్ ఐ నారాయణ నిల్వచేసిన డంపులను సీట్ చేసి అనుమతి లేకుండా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇసుకకు త్వరలోనే వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇసుక డంపులను సీజ్ చేయడంతో ఇసుక వ్యాపారుల్లో గుబులు రేపుతుంది.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేసిన మోహన్ రావ్ పటేల్



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 12 :** తానూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ మీడియం)- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం- గిరిజన ఆశ్రమ పాఠశాల -జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -ఎల్వి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను సుమారు 200 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే నిర్దిష్ట లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా నిరంతరం కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి ఇటు చదువుకున్న పాఠశాలలకు, అటు కన్న తల్లిదండ్రుల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదురైనా వాటిని తీర్చేందుకు ప్రజా ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పాఠశాల అధ్యాపకులు, ట్రస్ట్ టీం సభ్యులు తానూరు మండల నాయకులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ఎడ్బిడ్ మల్లన్న జాతర

## - అంగరంగ వైభవంగా దేవుని కళ్యాణ మహోత్సవం




**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 12 :** మండలంలోని ఎడ్బిడ్ మల్లన్న దేవునికి చల్లని అంబళ్ళను భక్తులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ప్రారంభమైన రెండవ రోజైన బుధవారం ఎడ్బిడ్ తో పాటు మండలంలోని ఆయా గ్రామలనుండి కాకుండా ఇతర మండలం నుండి భక్తులు కాలినడకతో చల్లని అంబళ్ళు నెత్తిపైన తీసుకవచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తులు సత్యనారాయణ పూజలు చేశారు. అలాగే జాతర ప్రారంభమైన మొదటి రోజు మంగళవారం రాత్రి దేవుని కళ్యాణ మహోత్సవంను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. మల్లన్న దేవుని కళ్యాణం తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తరలివచ్చారు. నిర్వాహకులు, గ్రామస్తులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతర శనివారం వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పండితులు వైభవ్, బసవ రాజు, పూజారులు గొల్ల ఆశన్న, అశోక్, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుంచు అక్షయ రణధీర్ లకు సన్మానం



**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) ఫిబ్రవరి 12 :** తెలంగాణ బాషా సంస్కృతిక శాఖ మరియు మీనాక్షి నృత్య కళా నిలయం వారి ఆధ్వర్యంలో భారతముని జయంతి ఉత్సవాలు ద్వితీయ పెరిణి నృత్తోచత్వం కార్యక్రమని విజయవంతం చేసినందుకు గాను మీనాక్షి నృత్య కళా నిలయం వారు బీజేపీ నాయకులు సుంచు అక్షయ రణధీర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో అందె మారుతీ, గుర్రాల గంగాధర్, ఆకుల ప్రవీణ్, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూడిద గుమ్మడితో బోలెడు లాభాలు..!



బూడిద గుమ్మడికాయ అనేక ఔషధ గుణాలు కలిగిన అత్యంత పోషకమైన ఆహారం. ఉదయం ఖాళీ కడుపుతో గుమ్మడికాయ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవసరమైన పోషకాలతో నిండిన గుమ్మడికాయ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరాన్ని చల్లబరుస్తుంది. పరగడుపున బూడిద గుమ్మడి జ్యూస్ తాగితే.. సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వేద నిపుణులు. గుమ్మడికాయ దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుమ్మడిలోని విటమిన్లు, ఖనిజాలు, ఆహార ఫైబర్‌తో నిండిన బూడిద గుమ్మడికాయ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బూడిద గుమ్మడికాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుమ్మడికాయ జ్యూస్ తీసుకోవడం వల్ల మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. బూడిద గుమ్మడికాయలో 96 శాతం నీరు ఉంటుంది. 4 శాతంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాల్షియమ్, ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్ , కాపర్, నియాసిన్, థయామిన్, రిబోఫ్లావిన్ విటమిన్ బి1, బి 2, బి3, బి5, బి6, విటమిన్ సీ ఉంటాయి. బూడిద గుమ్మడికాయ ప్రోబయోటిక్ అంటే కడుపులో మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తుంది. యాంటాసిడ్‌గా పనిచేస్తుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్ మొదలైన సమస్యలను తగ్గిస్తుంది శరీరంలో పేరుకుపోయిన విష వ్యర్థాలను బయటికి పంపిస్తుంది. లివర్ పని తీరును మెరుగు పరుస్తుంది. బూడిద గుమ్మడికాయ రసంలో యాంజియోలైటిక్ లక్షణాలున్నాయి. ఇది నాడీ వ్యవస్థకుమంచిది. డిప్రెషన్, ఆందోళనతో బాధపడేవారికి చాలా మంచిది. మూర్ఛవ్యాధితో బాధపడేవారికి కూడా మేలు చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్ బూడిద గుమ్మడికాయ జ్యూస్. కేలరీలు , కార్బోహైడ్రేట్లు తక్కువ, జీరో ఫాట్ లక్షణాలు పైగా ఫైబర్ ఎక్కువ. మధుమేహం ఉన్న వారికి మంచిది. గుమ్మడి జ్యూస్ తీసుకోవటం వల్ల ఉబకాయాన్ని నిరోధిస్తుంది. కాబట్టి గుండె జబ్బుల రిస్క్ ను తగ్గిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది. గుమ్మడికాయలో విటమిన్ దీ3 అధికం. శక్తినిస్తుంది. రక్తంలో గ్లూకోజ్‌లెవెల్స్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి , సౌందర్యానికి మేలు చేస్తుంది. యాంటి ఏజింగ్‌గా పనిచేస్తుంది. ఫ్లవనాయిడ్స్ ఉన్నందున యాంటీ కేన్సర్‌గా పని చేస్తుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి పెంపొందిస్తుంది.

# కొలెస్ట్రాల్ సమస్యకు చెక్‌పెట్టే దివ్యౌషధం



మెరుగైన ఆరోగ్యానికి కూరగాయలు, ఆకు కూరలతో పాటు పండ్లు కూడా కీలక ప్రాత పోషిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్లలు, మినరల్స్ ఇతర పోషకాలు అందుతాయి.. అయితే కూరగాయలలో ఒకటైన బెండకాయ గురించి తప్పక తెలుసుకోవాలి..ఎందుకంటే.. ఇందులో బోలెడు ఔషధ గుణాలు నిండివున్నాయి. దీంతో దయాబెటిస్, క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం బెండకాయ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీరంలో వేడిని తగ్గిస్తుంది. బెండకాయలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ మన జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. బెండకాయలోని పోషకాలు కొలెస్ట్రాల్, బిపిని నియంత్రించడంలో మేలు చేస్తుంది. బెండకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రతిరోజూ బెండకాయ తినడం వల్ల బరువు తగ్గడానికి చాలా సహాయపడుతుంది. బెండకాయల్లో ఖనిజాలు, విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. బెండకాయలు తీసుకోవడం వలన రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే ఫోలేట్ కూడా హెల్త్ కి చాలా మంచిది. బెండకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. విటమిన్స్, మినరల్స్ కూడా ఇందులో ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గించడానికి బెండకాయ హెల్ప్ చేస్తుంది. బెండకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బెండకాయలు రోగనిరోధక శక్తిని పెంచడానికి అద్భుతంగా పనిచేస్తాయి. బెండకాయలను రెగ్యులర్‌గా తీసుకుంటే ఇమ్యూనిటీ పెరిగి అనేక రకాల ఇన్ఫెక్షన్స్‌కి దూరంగా ఉండొచ్చు. ముఖ్యంగా బెండకాయలు చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తాయి. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుతుంది. డయాబెటిస్ రాకుండా కాపాడుతుంది. బెండకాయల్లో ఉండే జిగురు కారణంగా తిన్న వెంటనే కడుపు నిండినట్లు అనిపిస్తుంది. బెండకాయలు తీసుకోవడం వల్ల హైడ్రేట్‌గా ఉండొచ్చు. బెండకాయల్లో విటమిన్ కె ఉంటుంది. ఇది ఎముకలు బలంగా మారడానికి సహాయపడుతుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్య రాకుండా కాపాడుతుంది. బెండకాయ ఆరోగ్యానికే కాదు, అందానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. వీటిని ప్రతిరోజూ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బెండకాయ తినడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. చర్మం అందంగా కనిపిస్తుంది. బెండకాయ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. బెండకాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. మిమ్మల్ని యవ్వనంగా ఉంచుతాయి..

# మకడామియా నట్స్‌తో ఆరోగ్యం..!



మకడామియా నట్స్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వాపు, కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని నయం చేస్తాయి. మకడామియా నట్స్ తింటే బరువు తగ్గడానికి అవకాశం లభిస్తుంది. మకడామియా నట్స్‌లో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన ఫీల్ అందిస్తుంది. మకడామియా నట్స్ తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి కూడా బయటపడొచ్చు. అజీర్తి సమస్యలు తొలగిపోతాయి. మకడామియాలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఖనిజాలు కూడా పుష్కలం. ఇందులో రాగి, జింక్ పుష్కలంగా ఉండటం వల్ల ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. అంతేకాదు మకడామియాలో విటమిన్ బి1, మాంగనీస్ కూడా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. మకడామియాలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు మకడామియా డైట్ లో చేర్చుకోవాలి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువ సమయం పాటు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు మకడామియా సహాయపడుతుంది. మకడామియాలో ఫైబర్ కడుపు ఆరోగ్యాన్ని మెరుగు చేస్తుంది. మకడామియా చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. మకడామియా నట్స్‌లో మోనోశాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తాయి. మకడామియా నట్స్ గుండె సమస్యలను నయం చేస్తాయి. మకడామియా నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధిక మోతాదులో ఉంటాయి. విటమిన్ ఈ, ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి, క్యాన్సర్ రిస్క్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. బ్రెయిన్ ఆరోగ్యానికి కూడా మకడామియా నట్స్ ఉపయోగపడతాయి. మకడామియా నట్స్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వాపు, కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని నయం చేస్తాయి. మకడామియా నట్స్ తింటే బరువు తగ్గడానికి అవకాశం లభిస్తుంది. మకడామియా నట్స్‌లో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన ఫీల్ అందిస్తుంది. మకడామియా నట్స్ తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి కూడా బయటపడొచ్చు. అజీర్తి సమస్యలు తొలగిపోతాయి.

# పరగడుపునే కొత్తిమీర జ్యూస్ తాగితే

ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. ఇది ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర రసం తాగడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. కొత్తిమీర విటమిన్లు సహా అనేక పోషకాలతో నిండి ఉంటాయి. దాని రసం మన చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్స్, ఐరన్, ప్రోటీన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్లు, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర జ్యూస్ శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును తగ్గిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గ్యాస్ , ఉబ్బరం వంటి ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కొత్తిమీరలో ఉండే యాంటీఆక్సిడెంట్లు , విటమిన్ ఎ, సి మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కొత్తిమీరలో ఉండే విటమిన్ ఎ మన కళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర రసం తాగడం వల్ల మన ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే కాల్షియం, మెగ్నీషియం ఎముకలకు పోషణను అందిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ తాగడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. ఇది ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర రసం తాగడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. కొత్తిమీర విటమిన్లు సహా అనేక పోషకాలతో నిండి ఉంటాయి. దాని రసం మన చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.

# దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్‌ల దడ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపునతో వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో దలాల్ స్ట్రీట్ బెంబేలెత్తుతోంది. ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయి పతనం, దేశీయంగా ఎలాంటి సానుకూలాంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. మంగళవారం సెషన్‌లోనూ బ్యాంకింగ్, ఆటో, లోహ, ఐటి స్టాక్స్ నేల చూపులు చూడటంతో మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,018 పాయింట్లు లేదా 1.32 శాతం పతనమై 76,293కు దిగజారింది. ఇంట్రాడేలో ఏకంగా 1,281 పాయింట్లు క్షీణించి 76,030.59 కనిష్ట స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 310 పాయింట్లు లేదా 1.32 శాతం కోల్పోయి 23,071 వద్ద ముగిసింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో తీవ్రంగా నష్టపోయాయి. స్మాల్ క్యాప్ 3.40 శాతం, మిడ్‌క్యాప్ 2.88 శాతం చొప్పున పతనమయ్యాయి. రియాల్టీ 3.14 శాతం, ఇండిస్ట్రీయల్ 2.87 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.59 శాతం, లోహ సూచీ 2.23 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9 లక్షల కోట్లు పైగా హరించుకుపోయి రూ.408 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ఐదు సెషన్లలో మొత్తంగా రూ.16.97 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. దీంతో మదుపర్లు ఆ మొత్తాన్ని కోల్పోయినట్లయ్యింది. సెన్సెక్స్-30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టీ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడింగ్ కాగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద నమోదవుతోంది. గడిచిన రెండు నెలల్లో స్మాల్ క్యాప్ స్టాక్స్ 17.5 శాతం పతనమయ్యాయి. 131 సూచీలు 52 వారాల కనిష్ట స్థాయిని తాకాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం



సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడంతో రెండో రోజు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లలో ప్రతికూలత నెలకొంది. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) భారత మార్కెట్ల నుంచి ఈక్విటీ తరలించుకుపోవడం కొనసాగుతోంది. ఫిబ్రవరి 10న రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 9.94 బిలియన్ డాలర్లు విలువ చేసే ఈక్విటీలను విక్రయించారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ టారిఫ్, ద్రవ్యోల్బణంపై సెనెట్ బ్యాకింగ్, హౌసింగ్ అర్బన్ అఫైర్స్ కమిటీ ముందు మాట్లడనున్నారు. భవిష్యత్తులో వడ్డీ తగ్గింపునపై సంకేతాలు ఇవ్వొచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లను అవిశ్వాసానికి గురి చేస్తోన్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ మార్కెట్లలో కనీసం జోష్ లేకపోవడం పరిశ్రమ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పటికీ.. బడ్జెట్‌లో మధ్య తరగతికి ఆదాయ పన్ను పరిమితిని పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై పెరుగుతున్న అనుమానాలు ఇన్వెస్టర్లను అమ్మకాలకు మొగ్గు చూపేలా చేస్తోన్నా యని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు దూరంగా ఉండటమే మేలని అభిప్రాయపడుతోన్నారు.

# దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్ సెగ

**ముంబయి :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా టారిఫ్ హెచ్చరికలు భారత మార్కెట్లను మరింత ఒత్తిడికి గురి చేశాయి. దీనికి తోడు ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయిపై ఒత్తిడి నేపథ్యంలో సోమవారం బీఎస్ఈ సెన్సెక్స్ 548 పాయింట్లు లేదా 0.70 శాతం క్షీణించి 77,312కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 178 పాయింట్లు లేదా 0.76 శాతం కోల్పోయి 23,382 వద్ద ముగిసింది. దీంతో వరుసగా నాలుగో సెషన్‌లోనూ దలాల్ స్ట్రీట్ నష్టాలు చవి చూసినట్లయ్యింది. మోడీ సర్కార్ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్, ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు మార్కెట్లలో విశ్వాసాన్ని నింపలేకపోవడం విశేషం. సోమవారం సెషన్‌లో బ్లూ చిప్ స్టాక్స్ బ్యాంకింగ్, మెటల్, ఆయిల్ షేర్లు తీవ్ర



అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. 'అమెరికా టారిఫ్ ముప్పు ఇన్వెస్టర్లు, మార్కెట్ల సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. రిస్క్ అసెట్స్‌లో పెట్టుబడులు పెట్టడం కంటే సురక్షిత పెట్టుబడి మార్గం బంగారంలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ప్రాధాన్యం ఇస్తున్నారు' అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ పేర్కొన్నారు. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6 లక్షల కోట్లు ఆవిరి కావడంతో రూ.418 లక్షల కోట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధిక నష్టాలు చవి చూశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికన్ డాలర్ బలపడడం, అక్కడి పదేండ్ల బాండ్ల రాబడులు 4.4 శాతం పైనే ఉండటంతో ఎఫ్ఐఐలు తరలిపోతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

# బంగారం 88,500

**న్యూఢిల్లీ :** బంగారం ధర భగ్గుమంటోంది. పేద, సామాన్యులు కొనలేని స్థాయికి చేరింది. ఒక్క రోజులోనే రూ.2,430 పెరిగింది. మునుపెన్నడూ లేని స్థాయిలో 10 గ్రాములు అపరంజి రూ.88,000 మార్క్‌ను దాటేసింది. ట్రంప్ టారిఫ్ యుద్ధ భయాలు, రూపాయి పతనం పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.88,500గా పలికిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గత వారం ముగింపు నాటికి అపరంజి ధర రూ.86,070గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.97,500గా పలికింది. అపరంజి ఒక్క పూటలోనే రూ.2వేల పైగా పెరగడం ఆందోళనకరం. ప్రపంచ మార్కెట్‌లోనూ స్పాట్‌గోల్డ్ ఔన్స్ ధర రూ.2,900 డాలర్లను దాటేసింది. ఔన్స్ ధర 3,000కే చేరొచ్చని నిపుణులు అంచనా



వేస్తున్నారు. అంతర్జాతీయ పరిణమాలు, వరుసగా పడిపోతున్న రూపాయి విలువ బంగారం ధర పెరుగుదలకు కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా దిగుమతి చేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25 శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడంతో బంగారం ధర భగ్గుమంది. ట్రంప్ వాణిజ్య యుద్ధ భయాలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారానికి డిమాండ్‌ను పెంచింది. టారిఫ్‌లు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న భయాలు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# హోమ్ లోన్ తీసుకుంటున్నారా..?

మీరు కూడా ఇల్లు కొనడానికి లేదా వస్తువులు కొనడానికి మొదటిసారి గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే, మీరు దాని గురించి ప్రతిదీ అర్థం చేసుకోవాలి. మీరు గృహ రుణం తీసుకునే సమయంలో ఎక్కువ కాలం ఈఎంఐలతో కొనసాగకూడదనుకుంటే, గృహ రుణం తీసుకునే ముందు మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తద్వారా మీరు రుణాన్ని సులభంగా తిరిగి చెల్లించవచ్చు. అధిక ఈఎంఐ భారాన్ని మోయాల్సిన అవసరం లేదు. గృహ రుణం తీసుకునేటప్పుడు ముందుగా మీ ఈఎంఐ ని లెక్కించండి. లోన్ మొత్తం, వడ్డీ రేటు, లోన్ కాలపరిమితి ఆధారంగా మీరు ముందుగానే ఈఎంఐని అంచనా వేయవచ్చు. చాలా బ్యాంకులు ఇప్పటికే మీకు ఈఎంఐ వివరాలను అందిస్తాయి. మీ నెలవారీ వాయిదాలు ఎంత అవుతాయో మీరు సులభంగా తెలుసుకోవచ్చు. ఇది మీ బడ్జెట్‌కు సరిపోతుందో లేదో నిర్ణయించుకోవడానికి ఇది మీకు సహాయపడుతుంది. రుణంలో ప్రధాన సమస్య వడ్డీ రేటు. ఇది మీ



ఈఎంఐ ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి గృహ రుణం తీసుకునే ముందు, వివిధ బ్యాంకుల వడ్డీ రేట్ల గురించి తెలుసుకోండి. అలాగే ఏ బ్యాంకు మీకు తక్కువ వడ్డీ రేటు ఇస్తుందో నిర్ధారించుకోండి. తద్వారా మీ ఈఎంఐ తగ్గుతుంది. రుణ వ్యవధి ఎక్కువైతే ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ వడ్డీ ఎక్కువగా ఉంటుంది. అందుకే మీ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రుణ వ్యవధిని ఎంచుకోండి. స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది కానీ ఈఎంఐ ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలపై ఈఎంఐ తక్కువగా ఉంటుంది. కానీ మీరు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. గృహ రుణం తీసుకునే ముందు మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను సరిగ్గా అంచనా వేయండి. లోన్ ఈఎంఐ చెల్లించిన తర్వాత కూడా, పొదుపు కోసం మీ దగ్గర తగినంత డబ్బు ఉందని నిర్ధారించుకోండి. అధిక ఖర్చుల కారణంగా ఈఎంఐ లు చెల్లించడం కష్టం కావచ్చు. ఇది ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది. చాలా బ్యాంకులు మీ గృహ రుణానికి ముందస్తు చెల్లింపు చేసే అవకాశాన్ని మీకు అందిస్తాయి. మీరు ప్రారంభంలో మంచి మొత్తాన్ని చెల్లిస్తే మీ రుణం తగ్గుతుంది. మీ ఈఎంఐ కూడా తక్కువగా ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు, వడ్డీ రేటును మాత్రమే కాకుండా, బ్యాంకు విధించే ఇతర ఛార్జీలను కూడా గుర్తుంచుకోండి. మీరు రుణాన్ని ముందుగానే చెల్లించాలనుకుంటే, తర్వాత ఊహించని ఖర్చులను ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా జరిమానాల గురించి తెలుసుకోండి. కొన్ని బ్యాంకులు గృహ రుణాలతో పాటు బీమా పథకాలను కూడా అందిస్తాయి. ఇవి రుణం తిరిగి చెల్లించే సమయంలో ఏవైనా ఊహించని సంఘటనల నుండి రక్షణ కల్పిస్తాయి. కానీ బీమా నిబంధనలు, ఛార్జీలను తెలుసుకోవడం ముఖ్యం. గృహ రుణం తీసుకునేటప్పుడు, మీ ఆరోగ్యం, పిల్లల చదువు లేదా ఇతర అవసరాలకు తగినంత డబ్బు మీ వద్ద ఉందని నిర్ధారించుకోండి.

# బుమ్రా ఫిట్‌గా ఉన్నా..

## ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించిన బీసీసీఐ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు, టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. డాషింగ్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా వన్డే టీం ఇండియా నుంచి తప్పుకున్నాడు. బుమ్రా స్థానంలో టీమిండియా సెలెక్టర్ అజిత్ అగార్కర్ హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు, బుమ్రాను జట్టులోకి తీసుకున్న తర్వాత, అతను వైద్యపరంగా పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని మీడియా నివేదికలు వెలువడిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ, టీం ఇండియా సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఎటువంటి రిస్క్ తీసుకోకుండా, ఈ బౌలర్‌ను రాబోయే ఐసీసీ టోర్నమెంట్‌కు దూరంగా ఉంచారు. నిజానికి, ఆస్ట్రేలియా పర్యటనలో చివరి సిడ్నీ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రాకు వెన్నునొప్పి వచ్చింది. ఆ తర్వాత, అతను స్కాన్ కోసం ఆసుపత్రికి వెళ్లాడు. ఆ మ్యాచ్‌లో మళ్లీ బౌలింగ్ చేయలేకపోయాడు. అప్పటి నుంచి, బుమ్రా ఆటకు దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో



తన పునరావాసాన్ని కూడా పూర్తి చేసుకున్నాడు. బీసీసీఐ అధికారి ఒకరు పీటీఐకి తెలిపారు. కండిషనింగ్ కోచ్ రజనీకాంత్, ఫిజియో తులసి మార్గదర్శకత్వంలో పునరావాసం పూర్తి చేసుకున్నాడు. అయితే, అతని స్కాన్ నివేదిక కూడా సరైనదే. కానీ ఎన్‌సీఏ అధిపతి నితిన్ పటేల్ బుమ్రాపై తుది నిర్ణయాన్ని అజిత్ అగార్కర్‌కు వదిలేశాడు. ఎన్‌సీఏ చీఫ్ నితిన్ పటేల్ పంపిన నివేదికలో బుమ్రా తన పునరావాసం పూర్తి చేశాడని, స్కాన్ నివేదిక బాగానే ఉందని స్పష్టం చేశాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. కానీ, టోర్నమెంట్ ప్రారంభమయ్యే సమయానికి అతను బౌలింగ్ చేయడానికి ఫిట్‌గా ఉంటాడో లేదో తేల్చలేకపోయాడు. ఈ కారణంగానే సెలెక్టర్లు ఎటువంటి రిస్క్ తీసుకోలేదు. అహ్మదాబాద్‌లో సెలెక్టర్ అజిత్ అగార్కర్, గౌతమ్ గంభీర్, రోహిత్ శర్మల మధ్య సమావేశం జరిగింది. దీనిలో జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా గురించి చాలా సేపు చర్చ జరిగింది. చివరికి ఎవరూ బుమ్రాతో రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడలేదు. దీని కారణంగా అతను ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో యువ బౌలర్ హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు.

# అహ్మదాబాద్‌లో రోహిత్ సరికొత్త రికార్డ్

ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఆదివారం కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ 90 బంతుల్లో 119 పరుగులు చేశాడు. కెప్టెన్‌గా తన 50వ వన్డేలో రోహిత్ 12 ఫోర్లు, 7 సిక్సర్లు బాదడంతో భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 305 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐసీసీ ట్రోఫీని గెలుచుకున్న ముగ్గురు భారత కెప్టెన్లలో ఒకరైన 37 ఏళ్ల కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ, చివరి వన్డేలో కూడా భారీ స్కోర్ చేయాలని అంతా భావిస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12 బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ 13 పరుగులు చేస్తే, వన్డేల్లో 11,000 పరుగులు పూర్తి చేసిన ప్రపంచంలోనే రెండవ అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. రోహిత్ జూన్ 23, 2007న బెల్‌ఫాస్ట్‌లో ఐర్లాండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 267 వన్డేల్లో 10,987 పరుగులు చేశాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 11,000 పరుగులు చేసిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. కోహ్లీ తన 230వ వన్డేలో 222వ ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించగా, రోహిత్ ఇప్పటివరకు 259 ఇన్నింగ్స్‌లు ఆడాడు. మూడో వన్డేలోనూ రోహిత్ సెంచరీ సాధిస్తే, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ తర్వాత 50 అంతర్జాతీయ సెంచరీలు సాధించిన మూడో భారత బ్యాట్స్‌మన్‌గా నిలిచే అవకాశం ఉంటుంది. టెండూల్కర్ తన కెరీర్‌లో 664 మ్యాచ్‌ల్లో 100 సెంచరీలు సాధించగా, కోహ్లీ ఇప్పటివరకు 544 మ్యాచ్‌ల్లో 81 సెంచరీలు సాధించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో రోహిత్, వన్డే క్రికెట్‌లో క్రిస్ గేల్ 331 సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టాడు. అతను అహ్మదాబాద్‌లో కనీసం 14 సిక్సర్లు కొడితే, వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్ అవుతాడు. ప్రస్తుతం ఈ రికార్డు పాకిస్తాన్ మాజీ కెప్టెన్, లెజెండరీ ఆల్ రౌండర్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. తన 19 ఏళ్ల వన్డే కెరీర్‌లో 398 మ్యాచ్‌ల్లో అఫ్రిది 351 సిక్సర్లు బాదాడు.

# రోహిత్ భుజాలపై 8 ఏళ్ల కోహ్లీ ప్రతీకారం..?

మూడోసారి టైటిల్ గెలుచుకోవాలనే ఉద్దేశ్యంతో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే ఈ ఐసీసీ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సన్నాహాలు పూర్తి చేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో భారత జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌తో తన పోరాటాన్ని ప్రారంభిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో భారత జట్టు మరోసారి 2002, 2013 నాటి చరిత్రను పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తుంది. ఇది 9వ ఛాంపియన్స్ ట్రోఫీ. ఈ టోర్నమెంట్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది. చివరి ఎడిషన్ 2017 సంవత్సరంలో నిర్వహించారు. ఆ ఏడాది పాకిస్తాన్ జట్టు టీమిండియా కలలను చెదరగొట్టి టైటిల్ గెలుచుకుంది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో రెండోసారి రన్నరప్‌గా నిలిచిన బాధను టీమిండియా ఎదుర్కోవాల్సి వచ్చింది. గత 8 ఎడిషన్లలో భారత జట్టు ప్రయాణం గురించి మాట్లాడితే, రెండు టైటిళ్లను గెలుచురెగా, రెండుసార్లు రన్నరప్‌గా నిలిచింది. 1998లో జరిగిన తొలి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. అక్కడ వెస్టిండీస్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. మొదటి ఎడిషన్‌లో భారత జట్టు మూడవ స్థానంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాను 44 పరుగుల తేడాతో ఓడించింది. 2000 సంవత్సరంలో భారత జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో న్యూజిలాండ్ ఆరు వికెట్ల తేడాతో ఓడించడంతో టైటిల్ గెలవాలనే భారత కల చెదిరిపోయింది. ఆ ఎడిషన్‌లో, భారత జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాను 20 పరుగుల తేడాతో, సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 95 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కానీ, భారత జట్టు ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

# ఢిల్లీ రూపాంతర పూర్వాపరాలు

అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఎలుబడులలో మహోన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్‌డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 13న దేశ రాజధానిగా ప్రారంభించబడింది. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే...ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతనమైనాయి. మహాభారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్రలోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా - యమునా మైదానానికి... ఆరావళీ - వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి. మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320-540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు. 1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హెూదాను కోల్పోయింది. మళ్ళీ 1911లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు. ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911 వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్‌కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్



పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు. షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి. కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు. కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ ఎ, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు. ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు. 1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై...1931లో నగర నిర్మాణం పూర్తయిన తర్వాత 1931లో ఫిబ్రవరి 13న, లార్డ్ ఇర్విన్‌చే న్యూ ఢిల్లీ రాజధానిగా ప్రారంభించ బడింది. భారత స్వాతంత్ర్యం తరువాత, 1947 లో, కొద్దిపాటి స్వయం ప్రతిపత్తి నిచ్చి, భారత ప్రభుత్వంచే నియమించ బడ్డ ప్రధాన కమీషనర్ కు పరిపాలనాధికారాలు ఇవ్వబడ్డాయి. 1956 లో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటింప బడినది. అలాగే ప్రధాన కమీషనర్ స్థానే లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. భారత రాజ్యాంగ (69వ సవరణ - 1991) ప్రకారం, పూర్వపు జాతీయ రాజధాని ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ద్వంద ప్రభుత్వ ( డయార్కీ) వ్యవస్థను పరిచయం చేశారు. ఈ వ్యవస్థలో ఎన్నికైన ప్రభుత్వానికి విశాలాధికారాలు ఇవ్వబడ్డాయి. లా ఆర్డర్ అధికారాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ చేతులలో వుంటాయి.

# భారత కోకిల సరోజినీ దేవి

దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేచ్ఛా, స్వాత్రంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు. భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా. బెంగాలీయుల ఆడపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది. 13సంవత్సరంలోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది. సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ



దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువనసుందరి దేవి ఒక కవయిత్రి. చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. ఇంగ్లీషు మాట్లాడాలని ఆమె ఎంతగానో ప్రయత్నిస్తూండేది. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు. సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి. అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. తాను చెప్పదలచుకున్న విషయము ఇతరుల హృదయాలకు హత్తుకుని ఆలోచింపజేసే విధంగా కమ్మని శైలిలో చిన్న తనం నాడే రచనలు ప్రారంభించిన ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. కానీ అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఆ రెండు సంవత్సరాలు పుస్తక పఠనంలోనే గడిపి అపారమైన జ్ఞానాన్ని సముపార్జించారు.ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు. లండన్లోనే ప్రముఖ కవులైన ఎడ్మండ్ గాస్, ఆర్థర్ సైమన్ల పరిచయం కలిగింది. ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హెూల్డ్"లో మూడు ప్రక్రియలూ ఉన్నాయి. ఆ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు. ఆర్థర్ సైమన్ ప్రోత్సాహంతో మొదటి కవితా సంకలనం వెలువడింది. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లకూ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొనటం జరిగింది. ఆనాటి కాంగ్రెస్ భావాలు చాలా ఆదర్శంగా ఉండేవి. సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది. సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి. ఆమె మొదటి1905లొ కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్విన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది. కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహెూరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు. 1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్యక్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహుకరించింది. భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిందామె. అందుకు ఫలితంగా అరెస్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్-ఇ-హిండ్' బంగారు పతాకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరా బాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది. ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఆమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది.ఆమెపై అభిమానంతో హైదరాబాదులో సికింద్రాబాద్ లో ఒక వీధికి సరోజినీ దేవి రోడ్డు' అని నామకరణం చేసారు. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి'ని కూడా స్థాపించారు. ఆమె విలువైన వస్తువులు ఇప్పటికీ సాలార్ జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాల లోనూ భద్రంగా ఉన్నాయి.